సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
20-02-2025
పేజీలు: 02

## మేఘాలయలో భూకంపం

ఈశాన్య రాష్ట్రం మేఘాలను భూకంపం వణికించింది. గారో హిల్స్ లో గురువారం ఉదయం 11:32 గంటల సమయంలో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.1గా నమోదైంది. భూమికి 5 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. అయితే, ఈ ప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు.













# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా

# మంత్రుల ప్రమాణం

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంల హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. పవన్ కల్యాణ్, చంద్రబాబుతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల BJP అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ CMగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ CM ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి MLAగా గెలిచినా రేఖా గుప్తా వైపే BJP అధిష్టానం మొగ్గుచూపింది.

## నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చారు: రేఖ గుప్తా

ఢిల్లీ సీఎం ఎవరనే దానిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు బుధవారం రాత్రి తెరపడింది. ఢిల్లీ బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ మీటింగ్‌లో ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే ఉపముఖ్యమంత్రిగా పర్వేశ్ వర్మను ప్రకటించారు. అయితే 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో సీఎంగా అవకాశం ఇవ్వండంపై రేఖ స్పందించారు. 'ఇది ఒక పెద్ద బాధ్యత. నాపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీ, బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదలు' అని తెలిపారు.ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖా గుప్తాను బీజేపీ అధిష్ఠానం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా నిలిచారు. గతంలో సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, ఆతిశీలు ఢిల్లీ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. రేఖా గుప్తాకు రెండేళ్ల వయసున్నప్పుడు ఆమె కుటుంబం హర్యానా నుంచి ఢిల్లీకి వచ్చి స్థిరపడింది. వృత్తి రీత్యా న్యాయవాది అయిన ఆమె.. కౌన్సిలర్‌గా పనిచేశారు. 2015, 2020 ఎన్నికల్లో పోటీచేసినా.. ఓటమి ఎదుర్కొన్నారు. ఈసారి అదే ప్రత్యర్థిని ఓడించి.. ఏకంగా సీఎం అయ్యారు. అయితే, సీఎం అవుతోన్న రేఖా గుప్తా వ్యక్తిగత వివరాలు, ఆస్తుల గురించి తెలుసుకోడానికి ఆసక్తిచూపుతున్నారు.

### పదేళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఎత్తుకెళ్లి బయటపడేశారు..

# ఇప్పుడు ఆయనే ఢిల్లీ స్పీకర్

పదేళ్ల క్రితం ఈ బీజేపీ నేతను.. అసెంబ్లీ నుంచి లాక్కెళ్లి.. ఎత్తుకెళ్లి.. మార్షల్ ఆయన్ను బయటపడేశారు. 2015, నవంబర్ 30న ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అల్కా లంబాపై బీజేపీ నేత ఓపీ శర్మ ఓ కామెంట్ చేశారు. దాన్ని నిరసిస్తూ అసెంబ్లీలో రగడ జరిగింది. ఆ సమయంలో విజేందర్ గుప్తా .. సభలో ఆప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెల్ల కుర్తా వేసుకుని ఆందోళన చేస్తున్న విజేందర్ గుప్తాను.. అసెంబ్లీ నుంచి మార్షల్ ఎత్తుకెళ్లారు. ఫర్నీచర్‌ను పట్టుకుని ఉన్నా.. ఆయన్ను అరడజను మంది గుంజుకెళ్లారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర సీఎంగా ఇవాళ రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ప్రభుత్వానికి ఇప్పుడు విజేందర్ గుప్తా స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. 2015 నుంచి ఆయన అదే స్థానంలో ఉన్నారు. పార్టీ తనకు స్పీకర్ బాధ్యతను అప్పగించినందుకు థ్యాంక్స్ చెప్పారు. తన బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు వెల్లడించారు. సభలో అర్థవంతమైన, ఆరోగ్యకరమైన చర్చలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీకి చెందిన 14 కాగ్ రిపోర్టులు పెండింగ్‌లో



ఉన్నాయని, ఆ ప్రభుత్వం చేసిన అక్రమాలను వెలికి తీయనున్నట్లు ఇటీవల విజేందర్ గుప్తా పేర్కొన్నారు. తప్పడు వాగ్దానాలతో ఢిల్లీ ప్రజల్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఎలా మోసం చేసిందో బహిర్గతం చేయనున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి విజేందర్ గుప్తా.. సీఎం పోస్టుకు షార్ట్‌లిస్టులో ఉన్నట్లు ఆరంభంలో ఊహాగానాలు వినిపించాయి. కానీ సీఎం పోస్టు రేఖా గుప్తాను వరించింది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# టాస్ ఓడిన భారత్..

## బంగ్లాదేశ్ బ్యాటింగ్.. అర్షదీప్‌కు నో ఛాన్స్




ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్, భారత్ మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. "వికెట్ బాగుంది. మొదట బ్యాటింగ్ చేసి మంచి స్కోర్ టీమిండియా ముందు పెడతాం. మా ప్లేయర్లు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు". అని బంగ్లా కెప్టెన్ శాంటో టాస్ అనంతరం చెప్పాడు. గ్రూప్ ఏ లో ఇరు జట్లకు ఇదే తొలి మ్యాచ్. బలహీనమైన బంగ్లాపై భారీ విజయం సాధించాలని టీమిండియా భావిస్తుంటే.. రోహిత్ సేనకు ఎలాగైనా షాక్ ఇవ్వాలని బంగ్లాదేశ్ ప్రయత్నాలు చేస్తుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా ముగ్గురు ఆల్ రౌండర్లతో బరిలోకి దిగుతుంది. ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు.. ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్.. ఐదుగురు బ్యాటర్లు భారత జట్టులో ఉన్నారు.

బంగ్లాదేశ్ (ప్లేయింగ్ XI): తాంజిద్ హసన్, సౌమ్య సర్కార్, నజ్ముల్ హొస్సేన్ శాంటో(కెప్టెన్), తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్(వికెట్ కీపర్), మెహిదీ హసన్ మిరాజ్, జాకర్ అలీ, రిషాద్ హొస్సేన్, తంజిమ్ హసన్ సకీబ్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్

భారత్ (ప్లేయింగ్ XI): రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ, కుల్దీప్ యాదవ్

## హైదరాబాద్‌లో విషాదం.. తుంగభద్రలో మునిగి డాక్టర్ అనన్య మృతి



సరదాగా విహారయాత్రకు వెళ్లిన వైద్యుల బృందంలో విషాదం చోటుచేసుకుంది. తుంగభద్రలో దూకి ఈత కొట్టే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అనన్యరావు (27) మృతిచెందారు. నదిలో నుంచి రెస్క్యూ టీమ్ తాజాగా ఆమె మృతదేహాన్ని బయటకు తీశారు. దీంతో, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వివరాల ప్రకారం.. డాక్టర్ అనన్యరావు, మరో ఇద్దరు స్నేహితులు సాత్విన్, హషితలతో కలిసి హంపీ టూర్‌కి వచ్చారు. స్మారకాలను వీక్షించి మంగళవారం రాత్రి సణాపుర గ్రామంలోని ఓ అతిథి గృహంలో బస చేశారు. బుధవారం మధ్యాహ్నం ఈత కొట్టడానికి తుంగభద్ర నది వద్దకు వెళ్లారు. అనంతరం, సుమారు 25 అడుగుల ఎత్తు గల బండరాయి నుంచి అనన్యరావు నీటిలో దూకి ఈత కొట్టాలనుకుంది. దీంతో, రాళ్ల పైనుంచి నీటిలో దూకేసింది. నీటిలో కాసేపు ఈత కొట్టిన అనన్య.. కాసేపటికే నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయింది. ఈ క్రమంలో అనన్య కాపాడేందుకు స్నేహితులు ప్రయత్నించారు. కానీ, వారి ప్రయత్నం ఫలించలేదు. ఇక, ఈ ప్రదేశంలో తుంగభద్ర రాతి గుహల్లో ప్రవహిస్తూ ఉంటుంది. యువతి ఈ గుహల్లో చిక్కుకు పోయింటారని పోలీసులు అనుమానించారు. దీంతో గంగావతి గ్రామీణ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

## వెయిట్ లిఫ్టింగ్ చేస్తూ 17 ఏండ్ల యువతి మృతి



రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో జరిగిన ఒక విషాదకరమైన సంఘటనలో, ఒక మైనర్ మహిళా పవర్‌లిఫ్టర్ శిక్షణ సమయంలో మెడపై బార్‌బెల్ పడి మరణించింది.జూనియర్ నేషనల్ గేమ్స్‌లో బంగారు పతక విజేత అయిన యష్టిక ఆచార్య ఫిబ్రవరి 18న జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు 270 కిలోల బార్‌బెల్ ఆమె మెడపై పడింది. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, ఆమె అక్కడికి చేరుకునేలోపే మరణించినట్లు ప్రకటించారు.17 ఏళ్ల యువతి ట్రైనర్ ఆమెను వెయిట్-లిఫ్టింగ్ సెషన్ ద్వారా నడిపిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆమె ట్రైనర్‌కు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి.నయా షహర్ పోలీస్ స్టేషన్ ఆఫీసర్ విక్రమ్ తివారీ, బార్‌బెల్ పడిపోవడం వల్ల మెడకు ప్రాణాంతక గాయం అయిందని ధృవీకరించారని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రసారం అవుతోందని ఆయన తెలిపారు.పోస్ట్‌మార్టం పరీక్ష తర్వాత, టీనేజర్ పవర్‌లిఫ్టర్ మృతదేహాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అంతిమ సంస్కారాల కోసం అప్పగించారు. యష్టిక ఇటీవల గోవాలో జరిగిన 33వ జాతీయ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో రెండు విభాగాల్లో బంగారు, వెండి పతకాలను గెలుచుకుంది.

## బ్యాక్టీరియా లేదు.. ఆ నీటిని తాగొచ్చు: సీఎం యోగి

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో బ్యాక్టీరియా ఉందన్న వార్తలపై సీఎం యోగి ఆదిత్యనాథ్ తాజాగా స్పందించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే ఆ చోటు ఎంతో పవిత్రమైందని.. ఆ నీళ్లను తాగొచ్చని చెప్పారు. సనాతన ధర్మం, గంగామాతపై ఫేక్ వీడియోలు, వార్తలు వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. నీటిని పరిశీలించిన CPCB.. అందులో బ్యాక్టీరియా ఉందని, స్నానానికి పనికిరాని NGTకి నివేదిక సమర్పించింది.ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద జనవరి 13న మహాకుంభ మేళా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నెల 26 వరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించాలని యూపీ ప్రభుత్వం నిర్ణయించింది. మహా కుంభమేళాకు 45 కోట్ల మంది వస్తారని యూపీ ప్రభుత్వం తొలుత అంచనా వేసింది. అయితే ఊహకందని రీతిలో ఇప్పటికే 56 కోట్ల మంది భక్తులు విచ్చేశారు. మరో 7 రోజులు మిగిలి ఉండడంతో భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉంది.

## టోల్ ప్లాజాల వద్ద అమల్లోకి కొత్త నిబంధనలు




ఫాస్టాగ్‌కు సంబంధించి జనవరి 28న ఎన్‌పీసీఐ జారీ చేసిన మార్గదర్శకాలు జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలకు వర్తించవని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) స్పష్టత ఇచ్చింది. మొన్నటి నుండి టోల్ ప్లాజాల వద్ద అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనలు వాహనదారుల్లో గందరగోళానికి దారి తీశాయి. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ వివరణ ఇచ్చింది.టోల్ ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ యాక్టివ్‌గా లేకున్నా, స్కాన్ చేసిన తర్వాత 10 నిమిషాల వరకు యాక్టివ్‌గా లేకున్నా లావాదేవీలను తిరస్కరిస్తామంటూ ఎన్‌పీసీఐ ఇటీవలి మార్గదర్శకాలు జారీ చేసింది. ఇలాంటి సందర్భాల్లో టోల్ ఫీజును రెండింతలు చెల్లించవలసి ఉంటుందని తెలిపింది.అయితే, వాహనం టోల్ ప్లాజాలను దాటినప్పుడు ఫాస్ట్ ట్యాగ్ స్థితి విషయంలో ఫాస్టాగ్ జారీ చేసిన బ్యాంకు, టోల్ పేమెంట్ అందుకున్న బ్యాంకు మధ్య వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఎన్‌పీసీఐ ఈ సర్క్యులర్‌ను జారీ చేసినట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది.

## 'ఛావా' సినిమాను రిజెక్ట్ చేసిన మహేశ్ బాబు.!




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 12 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 72,745 మంది భక్తులు దర్శించుకోగా 24,156 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.48 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

కపిలేశ్వరస్వామివారి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు గురువారం శ్రీ కపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం శ్రీ సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.






## ఢిల్లీ పీఠమెక్కిన మహిళా ముఖ్యమంత్రులు

డిల్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ ఎట్టకేలకు ముఖమంత్రిని ప్రకటించింది. ఫలితాలు వెలువడిన పది రోజుల తర్వాత ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఎంపిక చేసింది.నేడు (ఫిబ్రవరి 20న) బీజేపీకి రెండో మహిళా ముఖ్యమంత్రిగా ఆమె ఢిల్లీ పీఠానెక్కనున్నారు. దివంగత సుష్మా స్వరాజ్ తర్వాత, బీజేపీ ఢిల్లీకి రేఖ గుప్తాను మహిళా ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది ముఖ్యమంత్రి పదవికి యువ మహిళా నాయకురాలిని ఎంపిక చేయడం విశేషంగా నిలిచింది.

రికార్డులు

రెండు దశాబ్దాల క్రితం సుష్మా స్వరాజ్ ఢిల్లీకి బీజేపీ తరపున తొలి మహిళా ముఖ్యమంత్రి అయ్యారు. మరో మహిళా ముఖ్యమంత్రి కాంగ్రెస్‌కు చెందిన షీలా దీక్షిత్ - మూడు దశాబ్దాల పాటు ఢిల్లీని పాలించి రికార్డు సాధించారు. ఇపుడు ఆప్‌కి చెందిన అతిషి నుండి రేఖా గుప్తా మరో మహిళా ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించనున్నారు.

మహిళా సీఎంల విషయంలో ఢిల్లీదే రికార్డ్. పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, జమ్మూ & కాశ్మీర్ ,తమిళనాడు బిహార్, పంజాబ్, రాజస్థాన్ లాంటి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులు ఉన్నారు. రేఖ గుప్తా హర్యానాకు చెందినవారు. కానీ రేఖకు కేవలం 2 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, ఆమె కుటుంబం ఢిల్లీకి వచ్చింది. న్యాయవాదిగా కెరీర్ ఆరంభించారు. తాజా ఎన్నికల్లో బీజేపీ తరపున ఆమె తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అంతేకాదు ఇపుడు ఢిల్లీ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టనున్నారు. షాలిమార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖ గుప్తా ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి కానున్నారు. గత దశాబ్దంలో అమలు చేయని వాగ్దానాలు చేసిన నేపథ్యంలో ఢిల్లీ పాలన ఆమెకు కత్తిమీద సామే. 70 సీట్లలో 48 స్థానాలను గెలుచుకోవడం ద్వారా మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచిన సంగతి తెలిసిందే.

ఢిల్లీ పీఠమెక్కిన మహిళా మణులు

దేశరాజధాని నగరంఢిల్లీ సీఎం పీఠాన్ని ఇప్పటివరకు ముగ్గురు అధిరోహించారు. ఇపుడు ఈ జాబితాలో నాలుగోవారిగా రేఖా గుప్తా చేరారు.

సుష్మా స్వరాజ్ (బీజేపీ)

బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. చాలా స్వల్పకాలమే ఆమె సీఎంగా ఉన్నారు. 1998లో సుష్మా స్వరాజ్ ఢిల్లీకి తొలి మహిళా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి చరిత్ర సృష్టించారు. 1998 అక్టోబరు- 1998 డిసెంబరు వరకు ఆమె బాధ్యతలను నిర్వహించారు.

షీలా దీక్షిత్, (కాంగ్రెస్)

కాంగ్రెస్‌కు చెందిన షీలా దీక్షిత సుదీర్ఘ కాలం ఢిల్లీ సీఎంగా పనిచేసిన ఘనతను దక్కించుకున్నారు. 1998 డిసెంబరు- 2013 డిసెంబరు వరకు ఆమె సీఎంగా సేవలందించారు.

అతిషి మార్లెనా సింగ్ (ఆప్)

8వ ముఖ్యమంత్రిగా సెప్టెంబరు, 2024 - నుంచి ఫిబ్రవరి 2025 పనిచేశారు.

రేఖా గుప్తా(బీజేపీ)

రేఖా గుప్తా ఢిల్లీ తొమ్మిదో ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 20న ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కరిష్మా అందాలు

బాలీవుడ్ బ్యూటీ కరిష్మా తన్నా సీరియల్ యాక్టర్ గా కెరీర్ ప్రారంభించి ఆ తర్వాత సినిమాల్లో ఎంట్రీ ఇచ్చింది.తెలుగు ప్రేక్షకులకు అంతగా పరిచయంలేకపోవచ్చు కానీ బాలీవుడ్ లో మాత్రం మంచి పాపులారిటీ సంపాదించుకుంది.నాలుగు పదుల వయసులో కూడా కుర్రకారును కిర్రెక్కిస్తుంది. మేజర్ ఫిట్ నెస్ గోల్స్ సెట్ చేస్తున్న కరిష్మా తన్నా మహిళలకు ఫిట్ నెస్ ఇన్స్పిరేషన్ ఇస్తుంది.కరీష్మా కెరీర్ లో "గ్రాండ్ మస్తీ" మూవీ సూపర్ హిట్ అందుకుంది. ఈ మూవీలో బోల్డ్ కంటెంట్ సీన్లు చాలా పాపులర్ అయ్యాయి. ఈ బ్యూటీ హిందీలో బిగ్ బాస్ సీజన్ 8లో రన్నరప్ గా నిలిచింది.ఇక ఈ బ్యూటీ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త వరుణ్ బెంగరాను వివాహం చేసుకుంది.దోస్తీ, 'గ్రాండ్ మస్తీ', 'సంజు' పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత నాగిని 3 సీరియల్ చేసింది.ఇక ఈ బ్యూటీ అటు సినిమాల్లో అలరించడమే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటుంది.

